అధికారులు సమస్యలను పరిష్కరించాలి
-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బాలానగర్: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్‌లో స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, అధికారులతో కలిసి పర్యటించారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. సమస్య ఉన్న ప్రాంతంలో పైపులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమస్య అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.



మూసాపేట రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మహిషాసురమర్దినిగా ఎల్లమ్మతల్లి



సుమిత్రానగర్‌లోని కనకదుర్గ ఆలయంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు



వివేకానంద నగర్‌లో మహిషాసురమర్దినిగా చిత్తారమ్మ అమ్మవారు

అమ్మవారి దర్శనం.. ఉప్పొంగిన భక్తిభావం

నియోజకవర్గ జంట సర్కిళ్ల పరిధిలో దసరా నవరాత్రోత్సవాల సందర్భంగా శుక్రవారం పలు దేవాలయాల్లో అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు విచ్చేసి పూజలు నిర్వహించారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. **-జోన్‌బృందం**



అంబేద్కర్ నగర్‌లో అమ్మవారి పూజలో..



పూజలో పాల్గొన్న బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు



మూసాపేటలోని మండపంలో అమ్మవారి పూజలో మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్



కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు



కైత్లాపూర్‌లోని అమ్మవారి పూజలో భక్తులు



అంజయ్య నగర్‌లోని అమ్మవారి వద్ద..



దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చిత్రంతో కూడిన ఫొటోను అందజేశారు. కార్యక్రమంలో ఈవూరు సుజిత్‌కుమార్, మధు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. **-ఆల్విన్‌కాలనీ**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆల్విన్‌కాలనీ: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 50 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.21.34 లక్షల చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్, చిన్నోళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, ప్రసాద్, రమణారెడ్డి పాల్గొన్నారు.

నేడు రమ్యా గ్రౌండ్స్‌లో దసరా వేడుకలు

కూకట్‌పల్లి: దసరా పండుగ సందర్భంగా కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్స్‌లోని రామ్ లీలా మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్సవ కమిటీ చైర్మన్ హరీష్‌రెడ్డి, నిర్వాహకులు ప్రీతంరెడ్డి, సాయినాథ్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు. సాయంత్రం 6:30 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

జీహెచ్‌ఎంసీ సిబ్బందికి దుస్తులు అందజేత



ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌లోని జీహెచ్‌ఎంసీ, ఇంజినీరింగ్, శానిటేషన్, ఎంటమాలజీ, ఎలక్ట్రికల్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ సీవరేజ్ సిబ్బందికి విజయదశమి సందర్భంగా శుక్రవారం కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయక చవితి నుంచి బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా పలు డిపార్టుమెంట్‌లకు చెందిన సిబ్బంది వారి కుటుంబ సభ్యుల దూరంగా ఉంటూ పని చేశారన్నారు.

దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



కూకట్‌పల్లి: దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూర్చుతూ, వారి వ్యాపార కార్యకలాపాల్లో, వారి ఉద్యోగాల్లో ముందుకు వెళ్లాలని, విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ అందరికి విజయం చేకూర్చాలని ఆ అమ్మవారిని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన గాంధీ



ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై గెలిచే విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటామని తెలిపారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు.